కథానిక

# ఊహ

**మనుషుల్లో ఎదుటి వారి గురించి ఊహించే ఊహలు ఎక్కువ. ఆ ఊహలు, యదార్థం కాదనే నిజం ప్రత్యక్షంగా తెలిస్తే...**



ఇందిరా రంగారావు

అపర్ణకి చాలా చికాకుగా ఉంది. రోజులో ఎన్ని గంటలు ఈ కరెంటు కట్ చేస్తూ వుంటారో అని. భర్త శేఖర్‌కి ఉద్యోగరీత్యా పూనేకి ట్రాన్స్‌ఫర్ అయ్యింది. సహజీవన అపార్టుమెంట్సులో ఒక ఫ్లాటు అద్దెకు తీసుకొని ఉంటున్నారు. కూతురు అలేఖ్య, కొడుకు సన్ని, శేఖర్, అపర్ణ పూణేకి మెల్లిగా అలవాటు పడ్డారు. బిల్డింగ్ మొత్తానికి వీళ్ళు ఒక్కరే తెలుగువాళ్ళు. ఒక విధంగా చెప్పాలంటే కాస్మోపాలిటిన్ కుటుంబాలు ఇలా అన్ని రకాల కుటుంబాలు ఉండటం బాగానే ఉందనుకొంది అపర్ణ. ఒక్కొ ఫ్లోరులో నాలుగు కుటుంబాలు ఉన్నాయి. తలుపులు తెరిస్తే ఎదురుగా మిగతా మూడు ఫ్లాట్ల తలుపులు తెరిచిఉంటాయి. కరెంటుపోయినవుడు, వెలుతురు, గాలికోసం వాళ్ళతోబాటు తను తలుపులు తెరిచేది. వచ్చిన కొత్తలో అపర్ణకి తీరిక సమయం దొరకటమే గగణమయ్యేది. అలాంటిది మిగత మూడు ఇళ్ళవాళ్ళ పని ఎవుడు పూర్తిచేసుకుంటారో ఏమో తెలవదు వెంటనే "భాభీజీ" అంటు ఇంటిలోనికి వచ్చేయటం పరిపాటి అయ్యేది. ఇలా ఇంటికి వచ్చిన స్నేహితురాళ్ళకి టీ, బిస్కెట్లు ఏది వీలుంటే అది ఇచ్చేది "అతిథిదేవోభవ" అని చూసుకొవేది. వాళ్ళ కబుర్లు అయ్యేదాక ఓపికతో వింటూ భరించేది. దానివల్ల తను తెలుసుకున్నది ఏమంటే ఉత్తుత్తి కబుర్లు, ఒకర్ని గురించి మరొకరిమీద చాడీలు చెప్పటంతో రానురాను ఈ స్నేహితురాళ్ళ రాకపోకలు విసుగును కల్గించేవి. కరెంటు పోతే, గాలి, వెలుతురు లేకపోయినా భరించగలనుకాని, వీళ్లనింక భరించటం చాలా కష్టమనుకొని తలుపులు వేసుకొని తన పని చేసుకోవటంలో నిమగ్నురాలయ్యేది. ఇలా చేయటంతో అపర్ణ పనులన్నీ సవ్యంగా చేయగల్గేది. పక్క కుటుంబాల వారికిది కంటకంగ ఉండేది. "బాభీజీ ఆజ్‌కల్ ఆప్ మిల్తైసహీ హే! క్యాబాత్ హే" అంటు తలుపులు తట్టి మరీ అడిగేవారు. అపర్ణకి ఏం చెప్పి వీళ్ళనుంచి తప్పించుకోవాలా అని కోపం వచ్చినా అణుచుకొని తలుపులు తెర్చి అన్యథా భావించకండి. నాకు పనిమనిషి లేదు. భర్తకి పిల్లలకి అన్ని వేళకి అమర్చుకోవాలి. మన మాటల వల్ల నా పనులు టైంకి సవ్యంగా చేయలేకపోవటమే ముఖ్య కారణం. నా పనులు పూర్తికాగానే నేనే స్వయంగా మీ ఇళ్ళకు వస్తానని చెప్పి తలుపులు మూసికొని కుర్చీలో కూర్చుండి పోయేది కళ్ళు మూసుకొని.

అపర్ణకి రొటీనుతో జీవితం చాలా విరక్తిగా అనిపించేది. తెల్లవారి లేచింది మొదలు, విసుగు, విరామం లేకుండా శేఖరుకి, పిల్లలకి అన్నీ అమర్చాలి, బజారు పనులు, బ్యాంకు పనులు, పిల్లల చదువు విషయాలు ఒకటేమిటి అన్ని పనులు తనే ఛూసుకోవాల్సి వచ్చేది. ఈ సంసారం అవేది కూడా ఉద్యోగం చేయని స్త్రీలకి ఇరవై నాలుగు గంటల డ్యూటీ అనుకొనేది. భర్త శేఖర్ ప్రొద్దున్న ఇల్లు విడిచి వెళ్ళిన వాడు ఇంటికి తిరిగి రావటం ఇక చీకటి పడిన తర్వాతే. వీటన్నిటితో ఒక రెండు రోజులు మార్పుకోసం ఎక్కడికైన వెళ్ళివస్తే బావుండును అని కోరుకొనేది.

పూణేలో తెలుగు పుస్తకాలు స్టేషను దగ్గర ఉండే బుక్‌స్టాల్‌లో దొరుగుతాయని తెల్సుకొంది. బజారుపని పూర్తి చేసుకొని స్టేషన్ దగ్గర ఉండే బుక్‌స్టాల్‌కు వెళ్ళి ముందుగా ఏమేమి మెగజైన్స్ ఉన్నాయో అని చూసుకొంది. వాటిల్లోంచి తనకిష్టమైన పత్రికను తీసుకొంది. బాల్కనీలో కూర్చుని పత్రిక తీసి మెల్లగా చదవటంలో నిమగ్నురాలైంది. ఆడుకొంటామంటూ పిల్లలు బయటకు వెళ్లిపోయారు. కాలింగ్‌బెల్ మోగటం విని, లేచివెళ్ళి తలుపులు తెర్చి చూసింది అపర్ణ. శేఖరు అల్సిపోయిన ముఖంతో చిరునవ్వు చెరనీయక అలానే నించుని ఉన్నాడు. ఆతని చేతిలోని ఫైల్స్, టిఫిన్ బాక్స్, వాటర్ బాటిల్ ఉన్న బ్యాగ్ చేతిలో తీసుకొంది. శేఖరు లోపలికి వస్తూ "మనుషులు ఎక్కువ బస్సులు తక్కువ అబ్బా! క్యూల్లో నించుని నించుని నీర్సం వచ్చేస్తోంది. ఈసారి బోనస్ డబ్బుతో స్కూటర్ కొనుక్కొంటే గానీ పని జరిగేలా లేదు అపర్ణ" అంటూ కుర్చీలో నడుం వాల్చాడు. కిచెనుకి వెళ్ళి ముందుగానే చేసి పెట్టుకున్న ఉప్మా, కాఫి ట్రేలో పెట్టి అతని ముందు ఉంచింది తను ఒక కుర్చీ ఈడ్చుకొని ఎదురుగా కూర్చుంది. "ఉప్మా భేషుగ్గా ఉందోయ్. తెల్ల దొరలవల్ల మనకు అలవాటైన వ్యసనం ఈ కాఫీ ఉంది చూశావూ, అల్సటపోయి, జీవం పుంజుకొనే గొప్ప ఔషధమిది" అన్నాడు. శేఖరు మాటలకి చిన్నగా నవ్వుకుంది అపర్ణ. జేబులోంచి పొడుగాటి కవరు తీసి అపర్ణ చేతికిచ్చాడు శేఖరు. "మీ అన్నగారు వీరభద్రంగార్నించి స్పీడు పోస్టులో వచ్చింది." అన్నాడు. అన్నగారి కొడుకు శ్యాం అమెరికాలోని ఒక పెద్ద హాస్పటలులో డాక్టరుగా పనిచేస్తున్నాడు. వాడి పెళ్ళి విశేషాలతో ఉన్న ఉత్తరం అది. శ్యాం ఇండియాకు వచ్చాడని, వెంటనే ఒక సంబంధం ఖాయం చేశామని తక్కువ వ్యవధి ఉండటం వలన శుభలేఖలు ప్రింటు చేయించలేకపోయామని, ఒక వారంలోపే పెళ్ళి ముహుర్తం పెట్టుకొన్నామని మీరంతా సకుటుంబ సమేతంగా వచ్చి శ్యాం పెళ్ళి దగ్గర ఉండి జరిపించాల్సిందిగా, కోరుతున్నానని, పెళ్ళి కార్యక్రమాలు. ఎలా నిర్ణయించింది తెలియ జేశాడు. పెళ్ళి ముందురోజు ఒడుగు, భోజనాలు పెట్టు

